క్లుప్తంగా

ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి



ఎస్టీఓకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్

ఇబ్రహీంపట్నం: డీఎస్సీ(2008) ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వర్కల పరమేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నంలోని సబ్ ట్రెజరీ ఆఫీసర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. గత ఫిబ్రవరి నెల నుంచి జీతాలు రాక 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరగా వారికి జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారులు

మంచాల: నిరుపేద కుటుంబంలో పుట్టి పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న డాక్టర్ ఎస్.కె.భిక్షపతిని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీఓ బాలశంకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 25 మంది విద్యారులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. తాళ్లపల్లిగూడకు చెందిన భిక్షపతి పేద విద్యార్థులకు చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాతో సన్మానించి క్యాలిక్యూలేటర్, నోట్‌బుక్స్, ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికను అందజేశారు. పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన చెన్నారెడ్డిగూడ, మంచాల బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో భిక్షపతి, ఎంఈఓ రాందాస్, ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



జాపాలలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

మంచాల: మండలంలోని జాపాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్యగౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్శితులై పార్టీలో చేరామని చెప్పారు. వారిలో నోముల ప్రవీణ్, మంతని నగేష్‌యాదవ్, మంతని నరేష్ యాదవ్ ఉన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్, నాయకులు మహేష్‌గౌడ్, శేఖర్, రవి, లింగం, పరమేష్‌యాదవ్, సుమన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న టిప్పు సుల్తాన్

ఆమనగల్లు: మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి తలకొండపల్లి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వెంకటేశ్ రూ.51 వేలు విరాళం అందించారు. గ్రామానికి చెందిన ఆలయ కమిటీ సభ్యులు ఇటీవల ఆయన్ని కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. దీనికి స్పందించి రూ.51వేల చెక్కును మంగళవారం వెంకటేశ్ మిత్రమండలి అధ్యక్షుడు షేక్ టిప్పు సుల్తాన్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, వెంకటేశ్, ప్రవీన్, రాజు, జంగయ్య, నర్సింహ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ పర్యటనలో భాగంగా అబ్దుల్లాపూర్, కవాడిపల్లి, బండరావిరాల, చిన్నరావిరాల, బాటసింగారం, జాఫర్‌గూడ, ఇనాంగూడ, లష్కర్‌గూడ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

మోడల్ హౌస్!

- పూర్తికాని ఇందిరమ్మ నమూనా ఇల్లు
- 5 నెలలు గడిచినా ముందుకు కదలని వైనం



ఇబ్రహీంపట్నంలో అసంపూర్తిగా ఇందిరమ్మ మోడల్ హౌస్

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆదిలోనే అరోపణలు ఎదురవుతున్నాయి. నియోజకవర్గానికి ఓ నమూనా ఇంటిని నిర్మిస్తామన్న సర్కారు నిర్ణయం నీటి మీది రాతలు మారింది. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి గత జనవరి 17న స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భూమి పూజ చేశారు. 45 రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. నేటికి ఐదు దాటినా పనులు పూర్తికాకపోవడం శోచనీయం. అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగా పనులు నత్తతో పోటీ పడుతున్నాయి.

3,500 ఇళ్లు మంజూరు

నియోజకవర్గంలో పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలం ఉన్న అర్హులకు తొలివిడత కింద 3,500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం కింద రూ.5 లక్షలు నాలుగు విడతలుగా విడుదల చేయనున్నారు. మంజూరు పత్రాలను ఇటీవల లబ్ధిదారులకు ఎమ్మెల్యే రంగారెడ్డి అందజేశారు. ఈ ఇందిరమ్మ నమూనా ఇంటిని చూసి లబ్ధిదారులు తమ ఇల్లును నిర్మించుకోవాల్సి ఉంటుంది. 400 ఎస్ఎఫ్‌టీ కంటే తక్కువ 600 ఎస్ఎఫ్‌టీ కంటే ఎక్కువ కొలతలతో ఇంటి నిర్మాణం చేసినట్లేయితే నిధులు విడుదల కావని అధికారులు తెగేసి చెబుతున్నారు. కానీ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తికాకపోవడంతో లబ్ధిదారులు అటువైపు రావడంలేదు.

నిధుల వృథా!

పేదలకు ఇళ్ల మంజూరై ఇంటి నిర్మాణాలు మొదలైనా.. ఇంతవరకు ఇందిరమ్మ మోడల్ హౌస్ పూర్తి కాలేదు. అలాంటప్పుడు ఈ నిర్మాణం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిర్ణీత గడువులో నిర్మించకుండా, లబ్ధిదారులకు సైతం ఉపయోగపడనప్పుడు నిధులు వృథా కావడమే అవుతుందని స్థానికులు భావిస్తున్నారు.

త్వరలో పూర్తి చేస్తాం

స్లాబ్, గోడల వరకు నిర్మాణం పూర్తి అయింది. ప్లాస్టింగ్ వర్క్ నడుస్తుంది. వారం పది రోజుల్లో మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి అవుతుంది. మేస్త్రీ, లేబర్ అందుబాటులో లేకపోవడం జాప్యానికి కొంత కారణం. ఇప్పటివరకు రూ.3 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

– రాంచంద్రయ్య, హౌసింగ్ ఏఈ, ఇబ్రహీంపట్నం

లబ్ధిదారులకు శాపం

45 రోజుల్లో నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు మోడల్ హౌస్ అందుబాటులోకి రాకపోవడం లబ్ధిదారులకు శాపం. అధికారులు ఇళ్ల నిర్మాణానికి పలు ఆంక్షలు పెట్టారు. నమూనా ఇంటిని లబ్ధిదారులు చూస్తే, వారి నిర్మాణం సులువవుతుంది.

– భరత్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు

మోదీ పాలనలోనే అభివృద్ధి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరిప్రసాద్



మంగళపల్లిలో మాట్లాడుతున్న హరిప్రసాద్

ఆమనగల్లు: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో భారతదేశం ప్రగతిపథంలో దూసుకుపోతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ అన్నారు. మండలంలోని మంగళపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం 11 ఏళ్ల కేంద్రపాలనపై రచ్చబండ నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కేకే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. ప్రపంచంలో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని అన్నారు. బీజేపీ పాలనలో తీసుకువచ్చిన పథకాలతో ప్రతి సామాన్యుడి జీవితంలో మార్పు వచ్చిందన్నారు. స్వచ్ఛభారత్, పీఎం కిసాన్ యోజన, ఉజ్వల యోజన, జనధన్ పథకం, ముద్ర రుణాలు, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలలో మార్పు వచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, శ్రీశైలంయాదవ్, జి.నర్సింహ, శ్రీనివాస్, చంద్రమౌళి, భగవాన్‌రెడ్డి, పుల్లయ్య, జంగయ్య, ప్రభులింగం, కొమరయ్య, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, రాఘవేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

యాదయ్య సేవలు చిరస్మరణీయం



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఎమ్మెల్యే కసిరెడ్డి

కడ్తాల్: గ్రామ సర్పంచ్‌గా ఈర్లపల్లి యాదయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో ఈర్లపల్లి యాదయ్య ప్రథమ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన విగ్రహావిష్కరణతో పాటు, సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీతం, ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. ఈర్లపల్లి యాదయ్య క్రమశిక్షణ గల కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బీక్యానాయక్, జగన్, నర్సింహ, బీచ్యానాయక్, రామకృష్ణ, అశోక్, మధు, నరేందర్ తదితరులు ఉన్నారు.

సబితారెడ్డిపై విమర్శలు సరికాదు

బీఆర్‌ఎస్ నేత రాఘవేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

మహేశ్వరం: ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రోద్బలంలో రాజకీయంగా ఎదిగిన నేతలు ఆమెపైనే విమర్శలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకుడు మర్యాద రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారన్నారు. ఈ విషయం కొంత మందికి జీర్ణించుకోవడం లేదన్నారు. పార్టీకి వస్తున్న ఆదరణ చేసి ఓర్వలేక ఎమ్మెల్యే సబితారెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆమె మద్దతుతో ఎదిగిన నాయకులు సైతం మాట్లాడడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు జాన్‌రెడ్డి, రాజునాయక్, ఆంజనేయులుగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, శంకరయ్య, కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌చారి, అశోక్‌గౌడ్, కుమార్‌గౌడ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే సబితారెడ్డి



లబ్ధిదారుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాచుపల్లికి చెందిన కుమ్మరి జంగయ్యకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.33వేల చెక్కును మంగళవారం కార్యాలయంలో ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో రాజకీయాలకతీతంగా ఉన్నామన్నారు. ప్రజా సమస్యలను తన దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వాసి నర్సింహ, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుండాల సురేష్, నాయకులు నరేశ్, రాజు, ప్రతాప్‌రెడ్డి, రాములు, లక్ష్మయ్య, ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐకి సన్మానం



సీఐ మహేందర్‌రెడ్డికి శాలువా కప్పుతున్న భిక్షపతి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ(సీఐ)గా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డిని మంగళవారం ప్రముఖ సంఘ సేవకుడు, బీసీ నాయకుడు బజారు భిక్షపతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



కడ్తాల్: జగిత్యాల జిల్లా బీబీరాజుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు విడుదల కోసం అధికారుల చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసినా ఫలితం దక్కకపోవడంతో శంకరయ్య ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో నాటి సర్పంచులు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: 11 కేవీ మన్నెగూడ ఫీడర్, బోటిక్ ఫీడర్ పరిధిలో చెట్ల నరికివేత కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు మన్నెగూడలోని హెవెన్స్ కార్నర్, ఎస్ఎస్ఆర్ కాలనీ, శ్రీ సాయి హ్యాపి హోమ్స్, సాయి టౌన్‌షిప్, అవివా హోమ్స్, ఎంఎం కుంటలో నిలిపివేయనున్నారు.

బోటిక్ ఫీడర్ పరిధిలో

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు బోటిక్ ఫీడర్ నాదర్‌గుల్ పరిధిలోని జయసూర్య పట్నం, సీబీ ఎన్‌క్లేవ్స్, సరస్వతి ఎన్‌క్లేవ్, సాగర్ ఎన్‌క్లేవ్, అంబేడ్కర్‌నగర్, మారుతినగర్, టెంపుల్ టౌన్, చిల్కురి ఎన్‌క్లేవ్, రఘు హోమ్స్, శ్రీరామ ఎన్‌క్లేవ్, ఆదిభట్ల శివాలయం ఏరియా, నాదర్‌గుల్ గ్రామం, అయోధ్య నగర్, శాంతి నగర్, ధరణి ఎన్‌క్లేవ్, గ్రీన్ హోమ్స్ కాలనీ, బాలాజీ హోమ్స్, మారుతి ఎన్‌క్లేవ్‌లో నిలిపివేయనున్నామని ఏఈ పేర్కొన్నారు.

ఇంజాపూర్ పరిధిలో

ఇంజాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ టాటా ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు మన్నెగూడ గ్రామం, మెయిన్ రోడ్, ఎస్ఎల్ఆర్ కాలనీ, దుర్గాం జనాద్రి కాలనీ, బృందావనం కాలనీ. సరిగమ సిటీ, పగోడ ప్లాజా, విజేత విల్లాస్, వైట్ ఫీల్డ్, అరుంధతి కాలనీ, సిరి టౌన్‌షిప్, తిరుమలకాలనీలో సరఫరా నిలిపివేయనున్నామని ఏఈ రాములు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కమ్మగూడలోని నవభారత్ కాలనీ, ఏపీఏటీ కాలనీ, టీచర్స్‌కాలనీ, శివాజీనగర్, డీఆర్‌ఎల్‌కాలనీలో నిలిపివేయనున్నామని పేర్కొన్నారు.

మెరుగైన వసతులు కల్పించండి

ఎంపీడీఓ సుజాత



వసతిగృహంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుజాత

కడ్తాల్: విద్యార్థులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ సుజాత అన్నారు. మండల కేంద్రంలోని బాలుర గిరిజన వసతి గృహంతో పాటు, ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. అక్కడ పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యుత్తమంగా రాణించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

సగం వరకే నిర్మాణాలు



జైత్వారంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మిశ్రమ స్పందన
- గడువు విధించడంతో ఒత్తిడిలో లబ్ధిదారులు

కందుకూరు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడానికి ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ గడువు విధించడంతో అటు అధికారులు, ఇటు లబ్ధిదారులకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటివరకు మంజూరైన ఇళ్లల్లో సగం వరకే నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడంతో ఆయా ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. మిగతా వారు నిర్మాణాలు చేపట్టేలా అధికారులు ఒత్తిడి తెస్తున్నా ఆర్థిక వనరులు అందుబాటులో లేకపోవడం, మరోపక్క మంచి రోజులు లేకపోవడంతో పాటు ఇతరత్రా సమస్య కారణంగా చాలా మంది ఆసక్తి చూపడం లేదు.

1,222 ఇళ్లు మంజూరు

మండల పరిధిలోని 35 గ్రామ పంచాయతీల్లో 1,222 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. వాటిలో 621 ఇళ్లకు అధికారులు మార్కింగ్ ఇచ్చారు. 448 మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించగా, అందులో 80 ఇళ్ల వరకు బేస్‌మెంట్ లెవల్ వరకు పూర్తయ్యాయి. అందులో అగర్‌మియాగూడలో 11 ఇళ్లకు గాను 4 మాత్రమే ప్రారంభమయ్యాయి. ఆకులమైలారంలో 52 ఇళ్లు మంజూరు కాగా 18, అన్నోజిగూడలో 23 ఇళ్లకు గాను 5, బాచుపల్లిలో 34 ఇళ్లకు గాను 5, బైరాగిగూడలో 13 ఇళ్లకు గాను 3, బేగరికంచెలో 16 ఇళ్లకు గాను 3, బేగంపేటలో 42 ఇళ్లకు గాను 24, చిప్పలపల్లిలో 36 ఇళ్లకు గాను 16, దెబ్బడగూడలో 61 ఇళ్లకు గాను 18, దాసర్లపల్లిలో 28 ఇళ్లకు గాను 18, దాసర్లపల్లితండాలో 12 ఇళ్లకు గాను 7, దావూద్‌గూడతండాలో 6, ధన్నారంలో 15, గూడూరులో 10, గుమ్మడవెల్లిలో 18, జబ్బార్‌గూడలో 6, జైత్వారంలో 14, కందుకూరులో 8, కటికపల్లిలో 2, కొలన్‌గూడలో 10, కొత్తగూడలో 13, కొత్తూర్‌లో 17, లేమూరులో 33, మాదాపూర్‌లో 5, మీర్‌ఖాన్‌పేటలో 25, ముచ్చర్లలో 6, మురళీనగర్‌లో 14, నేదునూరులో 51, పెద్దమ్మతండాలో 6, పులిమామిడిలో 7, రాచులూరులో 9, సాయిరెడ్డిగూడలో 8, సరస్వతిగూడలో 7, సార్లరావులపల్లిలో 10, తిమ్మాపూర్‌లో 27 మంది మాత్రమే ప్రారంభించారు.

మంచి రోజులు లేక

చాలా మంది గ్రామాల్లో మంచి ముహూర్తాలు చూసుకునే ఇంటి నిర్మాణాలు ప్రారంభిస్తారు. కాగా ప్రస్తుతం మంచి రోజులు లేకపోవడంతో పాటు పలుచోట్ల వారి ఇళ్లల్లో ఎవరైనా మరణించినా, గర్భిణులుగా ఉన్నా ఇంటి నిర్మాణాలను చేపట్టలేరు. దీంతో పాటు ఆర్థికంగా వనరులు అందుబాటులో లేక చాలా మంది నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నెల 25న డెడ్‌లైన్‌గా విధించడంతో అధికారులు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించి ఇంటి నిర్మాణాలను ప్రారంభించేలా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. మరోపక్క ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన తర్వాతే బిల్లులను విడతల వారీగా మంజూరు చేయనుండటంతో ప్రస్తుతం వారి వద్ద నగదు లేక కూడా ఇల్లు ప్రారంభించలేకపోతున్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక రవాణాకు అవకాశం కల్పించినా మండల పరిధిలో నదులు, వాగుల వంటివి లేవు. దీంతో వారు మార్కెట్ ధర ప్రకారం ఇసుక కొనుగోలు చేయాల్సిందే.

రైతు సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్: సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, అధికారులు, నాయకులు

కడ్తాల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు భరోసా నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయడంతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి హాజరయ్యారు. అక్కడ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎకారకు రూ.12 వేల చొప్పున ప్రతి రైతుకు భరోసా ఇచ్చిందన్నారు. కడ్తాల్ మండలంలో 11,515 మంది రైతులకు రూ.13 కోట్లకు పైగా రైతుభరోసా నిధులు ఖాతాల్లో జమ చేశామన్నారు. అక్కడక్కడ కొన్ని సాంకేతిక సమస్యలతో కొంత మంది రైతులకు రాలేదన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఏడీఏ శోభారాణి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జగన్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, ఎంపీడీఓ సుజాత, ఏఓలు శ్రీలత, జ్యోత్స్న, లీనా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్, నాయకులు నరేశ్, వెంకటేశ్, మల్లేశ్‌గౌడ్, జంగారెడ్డి, సత్యం, యాదయ్య, రాజేందర్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు సంబరాలు

ఆమనగల్లు: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం అన్నారు. పట్టణంలోని రైతువేదిక భవనంలో మంగళవారం సాయంత్రం రైతు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా సంబరాలు కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండురంగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖలీల్, మాజీ ఎంపీపీ ధనుంజయ, నాయకులు ఖాదర్‌ఖాద్రి, రాగ్యానాయక్, శ్రీధర్ నాయక్, మహేశ్, శేఖర్‌గౌడ్, శ్రీనునాయక్, సురేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

చౌదర్‌పల్లిలో రైతు నేస్తం

యాచారం: మండల పరిధి చౌదర్‌పల్లి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా పథకంపై రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్‌రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహ, అక్బర్, ఏఓ రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.



యాచారం: కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



ఆమనగల్లులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకిస్తున్న నాయకులు